# అలసిన హృదయం

నీరజ

"పోస్ట్"

కేక వినీ వినగానే పరుగులాంటి నడకతో గుమ్మంలోనికి వచ్చింది సుభద్రమ్మ.

"మీకు రిజిష్టర్‌పోస్ట్ వచ్చిందమ్మ ఇదిగో యిక్కడ సంతకం పెట్టండి" అంటూ సంతకాన్ని పెట్టించుకొని, లెటర్ యిచ్చి వెళ్లిపోయాడు పోస్ట్‌మేన్

ఆ ఉత్తరంకోసమే రోజూ ఎదురుతెన్నులు చూస్తున్న సుభద్రమ్మ "వీడు రిజిష్టర్ చేసి పంపాల్సిన అవసరమే మొచ్చిందబ్బా' వారానికి ఓ జాబు వ్రాసేవాడు ఈసారి ఇరవై రోజులైనా ఉత్తరమే వ్రాయలేదెందుకో? ఈ కాస్త ఆలస్యానికే తన ప్రాణం ఎంత గిలగిలలాడిందో కదా! ఇంక నెలల తరబడి ఉత్తరం వ్రాయకున్నా, చూడకున్నా ఏమవుతానో?!" అనుకొంటూ

కొడుకు ఎలా వున్నాడో, ఏమి వ్రాసాడో, ఎందుకు యింత లేట్‌చేశాడో అనే ఆత్రంతో కాబోలు గభాలున కవరు చింపింది

లోపల సీల్‌చెయ్యని యింకో కవరు, కొడుకు దస్తూరితోవున్న లేఖ కన్పిస్తూనే మొదట లేఖ లందుకొని, కళ్లజోడు సర్దుకొని, కొడుకు జ్ఞాపకాలేవో ముట్టముట్టగా కాబోలు పెదవులపై చిఱునవ్వు నాట్యమాడుతుంటే ఆత్రంగా చదవసాగింది

ఉత్తరం చదివేకొద్దీ మొహంలో చిఱునవ్వు క్రమంగా దూరమవుతూ, ఆ స్థానంలో బాధావీచికలు కదలాడసాగాయి సాంతం చదవగానే కళ్లు అశ్రువులతో నిండిపోయాయి ఒక్క నిముషం కండ్లు మూసుకొని, తన్నుతాను సంభాళించుకొని, కవర్ అందుకొంది కవర్‌లోని ఫొటోలను ఒక్కొకటే జాగ్రత్తగాచూచి, కవర్‌లో పెట్టేసింది కండ్లు మరోసారి శుభ్రంగా తుడుచుకొని విషయాన్ని నమ్మలేకకాబోలు మరోసారి లేఖను అందుకొని ఒక్కో అక్షరం వట్టేవట్టి చదువుతూ నిజమేనని దృఢపర్చుకొంది అయినా మూడోసారి మళ్లీ చదవసాగింది

ప్రియమైన అమ్మకు,

మధు నమస్కరించి వ్రాయు జాబు ఏమనగా నేను యిక్కడ క్షేమంగానే వున్నాను

నీవు వ్రాసిన జాబు నిన్ననే చేరింది నేను లెటర్ వ్రాయనందులకు నీకేదో చాలా భయంగా వుందని వ్రాశావు లెటర్ వ్రాయడము కాస్త లేటయినంత మాత్రాన అంతగా భయపడితే ఎలాగమ్మా?

ఇంతకూ నేను లెటర్ వ్రాయను యింత లేట్ చెయ్యడానికి కారణం 'జరిగిన విషయం' ని కెలా తెలియచెప్పాలో తెలీకే నీ ముందుకు వచ్చి చెప్పడానికి నాకు ధైర్యం చాలలేదు



అందుకే ఈ ఉత్తరాన్నే ఆశ్రయిస్తున్నా

అమ్మా! మా కంపెనీ ఓనర్ కూతురు సరదాగా కాలేజి చదువులయ్యాక ఏమి చెయ్యాలో తోచక కాలక్షేపానికి మా ఆఫీస్‌లోనే పనిచేస్తోంది చాలా అందంగా వుంటుంది అదేమిటో, అదృష్టవశాత్తు నేనంటే ఆ అమ్మాయికి యిష్టం ఏర్పడింది నాకూ ఆ అమ్మాయి అంటే చాలా యిష్టం ఏర్పడింది అది ఎంతంటే మేము విడిపోతే బ్రతకలేనేమో అనేంత

ఈ విషయం మా ఓనర్‌కు తెలీగానే ఆయన వాళ్లమ్మాయిని చాలా కట్టుదిట్టం చేశాడు కానీ లాభంలేకపోయింది ఆ అమ్మాయి నన్నుతప్ప యింకెవర్నీ పెండ్లిచేసుకోనని మొండిపట్టుపట్టిందట వాళ్లనాన్న ఒప్పుకోకపోయేసరికి ఆత్మహత్య చేసుకోను ప్రయత్నించేసరికి వాళ్ల నాన్న భయపడి గ్రీన్‌సిగ్నల్ యిచ్చేశాడు మా పెండ్లికి అయితే ఓ షరతు పెట్టాడాయన అమ్మా! నీకు చెప్పడం (వ్రాయడం) మర్చిపోయా ఆ అమ్మాయి మనకులంకాదు ఆ మాటకొస్తే అసలు హిందువేకాదు వాళ్లమతం క్రిస్టియానిటీ

మా పెండ్లికి వాళ్ల నాన్న పెట్టిన షరతు ఏమంటే నేను వాళ్ల మతాన్ని మా పెండ్లికి ముందే స్వీకరించాలట

అమ్మా! నేను లేకపోతే ఆ అమ్మాయి బ్రతకదమ్మా పట్టుదలతో ఆత్మహత్యకు పూనుకొనైనా వాళ్లవాళ్లను ఒప్పించిందంటే ఆ అమ్మాయికి నే నంటే ఎంత ప్రేమో నీకూ అర్థం అయ్యిందనుకుంటా

మరి ఆ అమ్మాయికోసం నేను మాత్రం 'మతము వదులుకోలేనా?' అన్పించిందమ్మా మతంలో ఏముంది చెప్పు ఆచరణ ముఖ్యం గదా! ఏమైనా అన్నిమతాల సారాంశం ఒక్కటేకదా పరిశుద్ధమైన మనస్సుతో ధర్మాన్ని ఆచరించమనేకదా చెప్పేది అందుకే నేను నేను పదిరోజుల క్రితమే మతాన్ని మార్చుకొన్నానమ్మా ఈ విషయం నీకు బాధ కల్గించివుండొచ్చు కానీ యింతకంటె షాకయ్యే విషయం యింకొకటుంది అది చెప్పేముందే నన్ను క్షమించమ్మా

నేను నీకు మాటమాత్రమైన చెప్పకుండా, నీ అనుమతిలేకుండానే చేసిన పనికి నన్ను క్షమించడానికి నీకు చాలా 'శక్తి' అవసరమవుతుందని నాకు తెల్సు విషయం యేమిటంటే నాకు నాకు వారం క్రితమే చర్చిలో పెండ్లైపోయిందమ్మా

నీకు చెప్పాల్సిన బాధ్యత, ధర్మము నాకున్నా, నీ చేతులమీదుగా నా పెండ్లి చెయ్యాలనే నీ కలలు నాకు తెల్సినా, నీ వెంతటి పూర్వాచార పరాయణివో, ఎంత మత విశ్వాసివో నాకు తెలీందికాదు కదా! 'మతాన్ని మార్చుకొని, పెండ్లి చేసుకొంటానమ్మా' అంటే 'నీవు ప్రాణమైనా వదులుతానని బెదిరించో, అది సాధ్యంకాకపోతే అక్షరాలా ఆచరించో' యిది అవుతావని నాకు తెల్సమ్మా అందుకే నీముందుకు వచ్చి నా నిర్ణయం సడలించుకోలేక నీకు చెప్పకుండానే పెండ్లి చేసుకోవాల్సివచ్చింది




తూర్పుజర్మనీకి చెందిన డీటర్ సెంట్ క్రొత్తరకం సైకిల్‌ను కనుగొని మరో సారి గిన్నిస్‌బుక్‌లోకి ఎక్కుతున్నాడు ఈ క్రొత్తరకం సైకిల్ మీద బోర్లాపడుకొని వెళ్లవచ్చునట ప్రపంచంలోనే అతిపెద్దదైన సైకిల్‌ను తయారుచేసి 1988 లోనే గిన్నిస్‌బుక్‌లో మొదటిసారిగా డీటర్ స్థానం సంపాదించాడు

పెండ్లైన తర్వాత నీ దీవెనలకు 'ఎందుకు రాలేదా' అని నీకు అనుమానం వచ్చిందికదూ! నేను నీ కోడలితో ఒక్కసారైనా నీ ముందుకు వస్తే 'నీ వేమయిపోతావో' అని భయం ఒక కారణమైతే, ఎలిజబెత్, వాళ్లవాళ్లు ఖచ్చితంగా మనింటికి రారనే విషయం తెలీటమే యింకో కారణం

నీకు పరమతమంటే ఎలా గిట్టదో, అలాగే నీకంటె ఎక్కువగా యితరమతాన్ని సహించని మూఢత్వము వీళ్ల కుటుంబానికి వుందమ్మా అందుకే ఎవ్వరినీ నొప్పించకూడదనే నేను రాలేకపోయాను శవమీదటయినా నీ కోడలు రాదనిమాత్రం ఖచ్చితంగా చెప్పగలను

నీవు నన్ను మనస్ఫూర్తిగా క్షమిస్తే, పిలుచుకొని నేనొస్తానమ్మా అంతవరకు నీముందుకు వచ్చే సాహసం నాకులేదు

నీవు పెండ్లిని చూడలేకపోయినా కనీసం పెండ్లి ఫొటోలయినా చూస్తావేమోనని 'పెండ్లి ఫొటోలు' పంపిస్తున్నానమ్మా

అమ్మా! నేను చేయరాని తప్పు ఎంత కంటే ఘోరమైనది చేసినా నీవు నన్ను క్షమిస్తావని నాకు తెల్సమ్మా నన్ను క్షమించమ్మా నామీద కోపంతో నీవేమీ అఘాయిత్యానికి తలపడకమ్మా నామీద ఒట్టే నన్ను క్షమించి నీ అమూల్య, అమృతతుల్యమైన దీవెనలను నాకు అందిస్తావుకదూ!

ఇట్లు
నీ కొడుకు
**మధు.**

ముక్కలయిన హృదయంతో, అపనమ్మకంతో మూడోసారి ఉత్తరాన్ని అక్షరం అక్షరం పట్టి చదివి, ఫొటోలను చూస్తూ 'నిజమే'నని గ్రహించి, పిచ్చిదానిలా ఫొటోలను, ఉత్తరాన్ని మార్చి మార్చి చూడసాగింది సుభద్రమ్మ

అలా ఎంతసేపుండిపోయిందో ఆ పిచ్చితల్లి

* * * * * *

ఐదుమంది మగపిల్లల తర్వాత పుట్టిన సుభద్రను రామయ్య దంపతులు గారాబంగానే పెంచి, యుక్తవయస్సులో, చాలా ధనవంతుడయిన రఘురామయ్యగారి ఏకైక పుత్రుడయిన రాజగోపాల్‌కు యిచ్చి ఘనంగా వివాహం చేశారు

సహజంగా రఘురామయ్య కుటుంబంలోని వారంతా సద్బ్రాహ్మణ సంప్రదాయ పుట్టింటివాళ్లంటే ప్రేమగా చూచేవారు అత్తా, మామ, భర్తా కూడా.

'నా అంత అదృష్టవంతురాలు లేద'ని మురిసిపోయేది ఒకటే కాని విధి ఓర్వలేకపోయింది మధు ఆరునెలల పసికందుగా వుండగానే ఆక్సి

# అతికిన హృదయం

డెంట్‌లో రాజగోపాల్ దివంగతుడైనాడు దానితోనే క్రుంగిపోతున్న రఘురామయ్యకు, సుభద్రకు యింకొకదెబ్బ. కొడుకు పోయాడన్న బెంగతో నెల తిరిగేసరికి చనిపోయింది లక్ష్మమ్మ - సుభద్ర అత్త

కన్నతల్లిలా చూచే అత్త కూడా లేకపోయేసరికి దాదాపు పిచ్చిదాన్లా అయిన కోడలిని, తన దుఃఖాన్ని దిగమ్రింగి, పైకి గుండె నిబ్బరంను కనబరుస్తూ రఘురామయ్యే ఓదార్చి, మామూలు మనిషిని చేశాడు పుట్టింటివాళ్లు రమ్మన్నా, రానని ఖండితంగా చెప్పింది

వాళ్లిద్దరి ఆశలన్నీ మధుమీదే కళ్లలోపెట్టుకొని జాగ్రత్తగా పెంచసాగారు వాణ్ణిచూస్తూ తమ దుఃఖాన్ని మర్చేవారు

మరో ఐదేళ్లకు తన ఆస్తంతా సుభద్ర పేరుమీదే వ్రాసి, కన్నుమూసాడు రఘురామయ్య

ఒంటరి అయినా గుండెధైర్యం తెచ్చుకొంది ఆస్తిని పరులపాలు కాకుండా జాగ్రత్తగా చూస్తూ పంటపైన మిగిలే రాబడిని బ్యాంక్‌లో వేయసాగింది ఆస్తి లక్షలున్నా తనేకాక తన కొడుకుకూ నిరాడంబరంగా బ్రతకడం చిన్నప్పుడే నేర్పింది మధును సాధారణంగానే పెంచి, ఉన్నత విద్యావంతుణ్ణి, ఉన్నత ఉద్యోగస్తుణ్ణి చేయగల్గింది సుభద్రమ్మ

విజయవాడలో ఉద్యోగం రాగానే తల్లి కాళ్లకు నమస్కరిస్తూ తనతో రమ్మన్నాడు మధు కాని సుభద్ర మృదువుగా తిరస్కరిస్తూ 'తాను ఈ ఇంటిని వదలి రాలేనని, వారానికో పదిరోజులకో జాబు వ్రాస్తూ, వీలున్నప్పుడు వచ్చి వెళ్లమని' జాగ్రత్తలు చెప్పి ఓ వైపు సంతోషంగా మరోవైపు విషాదంగానే మధును ఆశీర్వదించి పంపింది

ఆవిధంగానే రెండేళ్ళుగా జాబులు వ్రాస్తూ, నెలకో, రెండునెలలకో ఓసారి తప్పకుండా వచ్చి తల్లిని చూసెళ్లేవాడు

ఇదుగో ఈసారే మనిషి రాకుండా, ఉత్తరం రాకుండావుండేసరికి కంగారుపడి తల్లి వ్రాసిన ఉత్తరానికి జవాబే ఈ లేఖ

* * * * * *

తానేమిటో, ఏం తింటున్నదో, ఎలా ప్రవర్తిస్తుందోకూడా తెలీకనే పిచ్చిదాన్లావున్న సుభద్రమ్మను చూచి చుట్టుప్రక్కలవారు భయాన్ని, దుఃఖాన్ని పొందారు వారికి సుభద్రమ్మ అంటే చాలా యిష్టం

కబురు అందీ అందగానే రెక్కలుకట్టుకువాలేడు రామం రామం, మధు ఒకే క్లాస్‌మేట్స్ తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోగా, ఆ పంచనా, ఈ పంచనా బ్రతికేవాడు అయినా చదువు ఆపక వారాలు చేసుకుబ్రతికేవాడు సుభద్రమ్మ నీడకు ఏ శుభముహూర్తాన చేరాడో గానీ, ఆమె వారాలు మాన్పించి తన రెండో కొడుకుగానే పెంచి, విద్య నేర్పింది

మధుతోపాటు డిగ్రీ ఫస్టన పాసవ్వగానే తర్వాత చదవ్వమంది మధుతోపాటు కానీ యింకా బరువవ్వడం యిష్టంలేని రామం ఒప్పుకోక ఓ చిన్న ఉద్యోగంలో ప్రవేశించి, స్వయంకృషితో రామం యిప్పుడు పెద్ద ఉద్యోగానికే వొచ్చాడు

సుభద్రమ్మ రామం దృష్టిలో ఓ దేవత తల్లిలేని తనకు ఆమెనే తల్లిగా భావించేవాడు

సుభద్రమ్మ పరిస్థితి వినగానే విలవిల్లాడుతూ వాలిపోయాడు కంటికి రెప్పగా జాగ్రత్తగా కాపాడుతూ, ఎలాగైతేనేం మరో నాలుగు నెలలకు మామూలు మనిషినిచేశాడు డాక్టర్లసాయంతో

ఈలోపలే విషయాన్ని అర్థంచేసుకొన్నాడు మధు వ్రాసిన లేఖను చదివి సుభద్రమ్మ బాధనూ గుర్తించాడు పిచ్చిదాన్లా ఆమె అప్పుడప్పుడు గొణిగే మాటలవల్ల

"ఇంతేనా మదూ నన్ను అర్ధం చేసుకొన్నది నాకు నీకంటె మతమెక్కువా? నీవు మతాన్నేనా, తల్లి ప్రేమనుకూడా మర్చావా? వీలుచూచుకొని నా దీవెనకు వస్తావురా" అని అనేక రకాలుగా గొణిగేది

"ఎంతచక్కగా నా కోరిక తీర్చి, నా ఆశీస్సులకు వచ్చావురా కన్నా" అని ఏడ్చేది అంతలోనే ఏదో తల్చుకొని పగలబడి నవ్వేది

రామం ఆమె బాదచూచి భరించలేక టెలిగ్రాం యిచ్చాడు ఉత్తరం వ్రాశాడు కానీ ఏమిటో! మధుమాత్రం ఈ నాలుగునెలల్లో ఒక్కసారికూడా రాలేదు తల్లిని చూడను

మామూలు మనిషయ్యాక సుభద్రమ్మలో గాంభీర్యం పెరిగింది ఏదో ఆలోచించి తానే బయలుదేరింది రామంతో కొడుకును, కోడల్ని తానే వెళ్లి ఆశీర్వదించడానికి

* * * * * *

నలభైఐదేళ్ల సుభద్రమ్మ ఈ నాలుగునెల్లకే అరవై ఏళ్లదాన్లా అయ్యింది ముందున్న యింటికి వెళ్తే ఖాళీచేశారని చెప్పగా, ఆఫీస్‌కెళ్లి అడ్రస్ కనుక్కొని జాగ్రత్తగా గమ్యంచేరారు

అది మూడంతస్తుల రంగుల భవనం పెద్ద కాంపౌండ్‌వాల్ గేటు తీసుకొని వెళ్లబోతే వాచ్‌మన్ అడ్డగించాడు

"ఎవరు మీరు? ఎవరు కావాలి" అంటూ

"మేము మదుసూదన్ కోసం వచ్చాము ఈమె అతని తల్లి"

వాచ్‌మన్ ఎగాదిగాచూచాడు చిక్కిశల్యమై, దుస్తులపై ఆసక్తిలేక మామూలు చీర ధరించి 'పేద'గా కన్పిస్తున్న ఆమెను నమ్మనట్లుగా చూస్తూ "చినబాబుకు ఎవ్వరూ లేనట్లు విన్నానే" అన్నాడు తాపీగా అక్కడ్నుంచి అంగుళమైనా కదలకుండా


ఆ మాటకు తుల్లిపడింది సుభద్రమ్మ మండిపడ్డ రామం కఠినంగా "ఎవరా అన్నది? ఏడా మదును యిలా పిలు" అనగానే కాస్తజంకి గేటుతీస్తూ వరండాలోనికి దారియిస్తూ అక్కడ కుర్చీలను చూపి "మీ రిక్కడే కూర్చోండి చిన్నబాబు పనిమీద బయటకెళ్లాడు అమ్మాయిగార్ని పిలుస్తాను" అంటూ లోపలికెళ్లి ఐదునిముషాల్లో తెల్లగా, నాజూగ్గా, అతి ఖరీదైన ఆధునిక దుస్తుల్లోవున్న యువతిని తీసుకొచ్చి "వీళ్లేనండి అయ్యగారికోసం వచ్చింది" అని చెప్పి తన స్థానానికి వెళ్లిపోయాడు

"ఎవరండీ మీరు? ఏం పనిమీద వచ్చారు?" చిరాకు అతికష్టంమీద ఆపుకొని అడుగుతున్న ఆమెను పరీక్షగాచూస్తూన్న సుభద్రమ్మ బదులుపలకలేదు

"ఈమె మధుసూదన్ తల్లి అండీ మధు కోసం వచ్చాం" పరిచయంచేసిన రామంవైపు, సుభద్రమ్మవైపు ఎగాదిగా చూస్తూ -

"సారీ! మీరు ఏ మధుసూదన్‌కోసం వచ్చారో? మావారికి కన్నతల్లి లేదట సంవత్సరం క్రితమే చనిపోయిందట ఇక తనకు ఎవ్వరూలేని అనాధనని చెప్పిన తర్వాతనే నేను మేరేజ్ చేసుకొన్నానతణ్ణి మీరు అడ్రస్ సరిగా చూచివెళ్లండి" ఆమె చెపుతూవుండగానే "హా! భగవాన్!" అంటూ కుప్పకూలి మూర్ఛబోయింది సుభద్రమ్మ

"ఏమిటి నాన్సెన్స్" అని మనస్సులో చాలా చిరాకుబడ్డా, అలా ఒక్కసారిగా షాక్‌తిన్నట్లు మూర్ఛబోయిన ఆ వృద్ధనుచూచి "అయ్యో! ఏమైందామెకి? చూడండి ఆప్రక్కనే గెస్ట్‌హౌస్ వుంది ఆమెను అక్కడకు తీసుకెళ్లండి కాస్త తేరుకోగానే అడ్రస్ సరిగాచూచి తీసుకెళ్లండి"



సానుభూతిగా అని వాచ్‌మెన్‌ను ఎల్చింది

వివర్ణమైన మొహంతో "చాలా థాంక్సండీ!" అని వాచ్‌మన్ సాయంతో గెస్ట్‌హౌస్‌లోని మంచంమీదికి చేర్చాడు రామం

వాచ్‌మన్‌ను నీళ్లడిగితే వెళ్లి నీళ్లూ, పాలు తీసుకొచ్చాడు మొహంపై నీళ్లు చిలకరించి, కర్చీఫుతో తుడిచి, సగంస్మృతిలోవున్న ఆమెతో పాలు త్రాగించాడు

ఇప్పుడిప్పుడే లేచే సూచనలు కన్పించలేదు అశాంతిగా అలా గేటుదగ్గరకు నడచి, వాచ్‌మన్‌తో బాతాఖానీ వేసుకొని మెల్లగా వివరాలన్నీ రాబట్టాడు

పర్రున కారు రావడము, వాచ్‌మన్ గేటు తీయగానే లోనికి తీసుకువచ్చి, కారు లాక్‌చేసి, యిలు తిరగగానే తననే పరీక్షగా చూస్తున్న రామంను చూడగానే ఆశ్చర్యపోయాడు మధు

"రామం! నువ్వేనా?" ఇంకా ఆశ్చర్యం లోంచి తేరుకోని మధు ప్రశ్నకు "నా పేరు మాత్రం రామమేలెండి మీరు మధుసూదన్‌గారనుకుంటాను నమస్తే అండి నేను, మా అమ్మ పొరపాటున యిది మా మధు యిల్లని వచ్చాము" వ్యంగ్యంగా గబగబా మాట్లాడుతున్న రామంను మధ్యలో ఆపుచేస్తూ "ఇదేమిట్రా యిలా మాట్లాడేస్తున్నావ్? అమ్మ అంటున్నావ్, కొంపదీసి మా అమ్మకూడా వచ్చిందా?" కంగారుగా ప్రశ్నించిన మధును అసహ్యంగాచూస్తూ -

"ఒకప్పటి మా మధు అమ్మలెండి ఇక్కడికి రాగానే తన స్థానమేమిటో ఒక్కసారిగా తెల్సుకొనేసరికి భరించలేక మూర్ఛపోయింది ఈ ఇంటి చిన్న యజమానురాలు దయదల్చి గెస్ట్‌హౌస్‌లో ఈ రాత్రికి ఆశ్రయమిచ్చింది లెండి" ముభావంగా అన్నాడు

"ఏమిటీ! అమ్మ వచ్చిందా? గెస్ట్‌హౌస్‌లో వుందా?" అంటూ సగంకంగారు, సగం ఆనందం ముప్పిరిగొనగా పరుగులాంటి నడకతో గెస్ట్‌హౌస్‌లోనికిచేరి శవంలా పడివున్న తల్లిని చూడగానే బాధగా "అమ్మా - అమ్మా" అంటూ తట్టి పిలవసాగాడు సుభద్రమ్మ పలకలేదు

"ఆమెను లేపకు కాస్త నిద్రపడ్తేనన్నా మేలే లేస్తే ఆమె బాధ చూచేదెవరు?" అంటున్న రామంవైపు చూస్తూ -

"మీ రిప్పుడు ఎందుకు వచ్చార్రా? నేనే పిలుచుకొని వస్తానని అమ్మకు జాబు వ్రాశానే? సరే ఇప్పుడు అమ్మకేమైంది?" సాధారణంగా ప్రశ్నిస్తున్న మధు ముఖంలో అంతకుముందు కన్పించిన బాధ లేదు దాని స్థానే కాస్త కంగారు కన్పడుతోంది అది గ్రహించిన రామంలో అణచుకొన్న కోపం పొంగుకొచ్చింది

'ఎందుకొచ్చార్రా' అని అడగడానికి సిగ్గులేదూ నీకు? చేసిన వెధవపని చాలక, తల్లిని చేరి తిట్లో, ఆశీస్సులో అందుకోవాలనే కనీస ధర్మం నీకుందనే యింగితమైనావుందా? నీవు చేసిన గాయంతో ఆమె పిచ్చిదైకూడా నీకోసం కలవరిస్తుంటే నీకు ఉత్తరం వ్రాసినా, టెలిగ్రామ్‌లు ఇచ్చినా కనీసం చూడనైనా వచ్చావా? అవేమీ చెయ్యపుగానీ నీవు రాకపోయినా, నీవు

# జితేంద్రకు టోపీ!



ఒక మందుల కంపెనీ నడిపే స్నేహితుడొకడు జితేంద్రకు డబ్బు లిస్తానని మోడల్‌గా నటించమని అభ్యర్థించి ఆనక డబ్బు లివ్వకుండా టోపీ వేశాడట సదరు ఆ కంపెనీ యజమాని తమ 'థర్టీ ప్లస్' టాబ్లెట్లు ప్రచారానికి మోడల్‌గా జితేంద్రను వుండమన్నాడట. జితేంద్ర పాపం స్నేహితుడి మాట కాదనలేకపోయాడు ఆఖరికి టాబ్లెట్ల ప్రచారం భారీ యెత్తున సాగింది కాని జితేంద్రకు మాత్రం యిస్తానన్న డబ్బు యివ్వలేదట ఆ స్నేహితుడు పాపం! జితేంద్ర!

తనముందుకు రావడానికి సిగ్గుపడ్తున్నావేమో అనే చిన్నభ్రమతో నిన్నుచూడవచ్చిన కన్నతల్లి ఎందుకు వచ్చిందని అడుగుతున్నావురా మధుసూదన్‌గారూ?" ఆవేశం, దుఃఖం పెనవేసుకొన్నందున అదోలా మారిన కంఠధ్వనితో ఫిర్యాదిస్తున్నట్లు అడుగుతున్న రామంనుచూచి తడబడుతూ తలొంచుకొని -

"నేను ఊర్లో లేనురా! హనీమూన్‌కు మావాళ్లు పంపారు" చిన్నగా అన్నాడు మధు

"'మీ'వాళ్లు హనీమూన్‌కు పంపుతుంటే నా కొక బాధ్యతవుంది నాకో కన్నతల్లి వుంది అక్కడికెళ్లి, ఆమె దీవెనలందుకొని, ఆమె అనుమతి తీసుకొస్తాను అనే ధైర్యం నీకులేకపోయిందా?"

"పరిస్థితి ఏమిటో నీకు తెలీదురా"

"ఎందుకు తెలీదు ఇక్కడికొచ్చాక 'నీ' పరిస్థితి, నీలోని అసలు భావం బాగానే అర్థం అయ్యిందిలే!"

"ఏమిట్రా ఏమిటి నువ్వు మాట్లాడేది? అసలు లోపలికి ఏమని చెప్పివచ్చారు? ఎలిజబెత్ చూచిందా మిమ్మల్ని? ఏమంది?" అంతకుముందున్న భావాలస్థానే మళ్లీ మునుపటి కంగారు చోటుచేసుకోగా ఆత్రుతగా ప్రశ్నిస్తుంటే -

"ఏమందా? ఏ తల్లీ పెంచనివిధంగా నిన్ను కంటికి రెప్పలా పెంచి, ప్రయోజకుణ్ణిచేసిన కన్నతల్లి బ్రతికుండగనే చచ్చిందని చెప్పి, అనాధగా నాటకమాడి ఆమె జాలిపొందటంవల్లనే పెండ్లి చేసుకొన్నాననే చిరు సత్యాంను గ్రహించేటట్లు చేసావురా ఒరేయ్ ఏ కొడుకు తీర్చుకోలేనివిధంగా చాలా చక్కగా తల్లి ఋణం తీర్చుకొన్నావుకదురా? ఆ తల్లి హృదయాన్ని ముక్కలుగా చేశావుకదురా ఛీఛీ నిన్ను చూస్తుంటేనే పంచపాతకాలు చుట్టుకొంటాయేమో అనిపిస్తోంది దయచేసి వెళ్లిపో" అని ముఖం ప్రక్కకు త్రిప్పుకొన్నాడు రామం

"ఏం చెయ్యనురా ఎలిజబెత్‌లేని జన్మ వ్యర్థమనిపించింది ఆమె ఏ బాదరబందీ లేని వాణ్ణే పెండ్లిచేసుకొంటుందని తెల్సాక అలా చెప్పక తప్పలేదురా" మెల్లగా అంటూంటే -

"అవున్లే నీ లాంటోళ్లకు తల్లి చనిపోయినా పర్వాలేదు ప్రేయసి ప్రేమను పొందటానికి "

"ఊరికే ఆవేశపడకురా, అమ్మకు మెలకువరానట్లుంది అదుగో నేనింకా రాలేదని ఎలిజబెత్ పిలుస్తోంది ప్రొద్దున మాట్లాడుదాం నేను భోజనం పంపిస్తా, భోంచెయ్యండి" మరోమాటు ఎదుర్కొనేశక్తి లేక గబ గబా వెళ్లిపోయాడు తను

తనను మధు పిల్చినప్పుడే సగంస్మృతిలో కొచ్చిఉన్న సుభద్రమ్మ అనక్తితో కండ్లు, పెదవి విప్పలేక అలాగేఉండిపోయి, తర్వాత మెలకువ వచ్చినా చెవుల ద్వారా వీళ్ల సంభాషణ సాంతం ఆలకించగానే, మధు పలుకులకు శిధిలమైన ఆమె హృదయం పూర్తిగా ముక్కలయ్యిందని తిరిగి లేచుకోని వినంగా

* * * * *

ఉదయం భార్యతో ముచ్చటిస్తూ తోటలో అటూ ఇటూ పచార్లుచేస్తున్న మధు, "మేము వెళ్తాము బాబూ, సెలవిప్పించండి" అనే మాట వినగానే గిర్రున తిరిగాడు వెనక్కి ఎదురు చిరునవ్వుతో ఉన్న తల్లి, గంభీరంగా ఉన్న రామంను చూసి అవాక్కయ్యాడు

"ఓ ఆవిడ లేచి, తిరుగుతూందే చూడండి మిస్టర్! ఇప్పుడయినా సరిగ్గాచూసి మరీ సరయిన అడ్రస్‌కు వెళ్లండి పాపం! ముసలావిడ, ఎంతని తిరగగలదు?" జాలిగా అంటున్న ఎలిజబెత్‌ను చూచి-

"మీ మంచితనానికి చాలా కృతజ్ఞతలమ్మా! మీరు రాత్రి ఆశ్రయమివ్వకుంటే రాత్రి ఏమయ్యేదాన్నో కదా! నన్నుకన్నతల్లిలా ఆదరించారు బాబూ, మీ మేలు ఈ జన్మలో తీర్చుకోలేను దేవుడు మీకు మేలుచేయుగాక!" అని సుభద్రమ్మ వెనుదిరగగానే-

"వెళ్తామండి చాలాథాంక్స్" అని రామం కూడా వెన్నంటాడు

మాటపలుకు లేకుండా అలాఉండిపోయిన మధుకు ఈ క్షణం నుంచి తనకు మనశ్శాంతి కూడా కరువుఅయిందనే విషయం గ్రహించలేకపోయాడు

* * * * *

"రామం"

# ఒక్క సెకనులో 160 నవలలు

ఇప్పుడున్న కంప్యూటర్ వ్యవస్థల కంటె 700 రెట్లు ఎక్కువ త్వరితంగా సమాచారాన్ని ప్రసారం చెయ్యగల 'హై స్పీడ్' కంప్యూటర్ వ్యవస్థ' ప్రస్తుతం రూపుదిద్దుకుంటున్న దశలో వున్నది

వివిధ విశ్వవిద్యాలయాలు, జాతీయ పరిశోదనాశాలలు, ప్రముఖ పారిశ్రామిక సంస్థల ఆధ్వర్యంలో 'హై స్పీడ్ కంప్యూటర్ వ్యవస్థ" రూపకల్పనకై నిర్వహించనున్న ఒక భారీ పరిశోధనా పథకాన్ని గురించి అమెరికా జాతీయ సైన్సు ఫౌండేషన్ ఇటీవల ఒక ప్రకటన చేసింది

ఈ మూడేళ్ల పరిశోధనా పథకం వల్ల సెకనుకు 100 కోట్ల 'బిట్స్' వంతున ప్రసారం చెయ్యగల మహా వేగభరితమైన ఒక నూతన కమ్యూనికేషన్ వ్యవస్థ ఆవిర్భవిస్తుందని దీని వల్ల సెకనుకు 50 వేల 'టైప్డ్' పేజీలను ఈ వ్యవస్థ ద్వారా ప్రసారం చెయ్యడానికి వీలవుతుందని, ఇంకా వివరంగా చెప్పాలంటే ఈ అత్యాదునిక కమ్యూనికేషన్ వ్యవస్థ ఒక సెకనులో పూర్తి నిడివి గల 160 నవలలను సైతం ప్రసారం చెయ్యగల సామర్థ్యాన్ని కలిగి వుంటుందని సైన్స్ ఫౌండేషన్ వెల్లడించింది కాగా, నేడు అందుబాటులో వున్న అతి వేగంగా పని చేసే కమ్యూనికేషన్ వ్యవస్థలు సైతం సెకనుకు 2 నవలలను మాత్రమే ప్రసారం చెయ్యగల సామర్థ్యాన్ని కలిగి వున్నాయి

ఇలా వుండగా, అమెరికాలో రూపొందుతున్న జిగా బిట్స్' అనే ఈ అత్యాధునిక కంప్యూటర్ వ్యవస్థ 1990 దశకం మధ్య కాలానికి అందుబాటులోకి రాగలదని భావిస్తున్నారు ఈ వ్యవస్థ రూపకల్పనకై జరిగే పరిశోదనల నిమిత్తం మొదటి 3 సంవత్సరాలలో అమెరికా జాతీయ సైన్సు ఫౌండేషన్, డిఫెన్స్ అడ్వాన్స్డ్ రీసెర్చి ప్రాజెక్ట్స్ ఏజెన్సీ' కలసి కోటి 58 లక్షల డాలర్లు ఖర్చు చేస్తాయి అనేక ప్రయివేట్ సంస్థలు అదనంగా మరో 10 కోట్ల డాలర్ల మొత్తాన్ని కూడా ఈ పరిశోదనలకై సమకూర్చుతున్నట్లు ఫౌండేషన్ అధికారులు తెలిపారు

(యు ఎస్ ఐ ఎస్)

# అతికిన హృదయం

" ఏమిటమ్మా"

"ఒకసారి కనకదుర్గ ఆలయానికి వెళ్లి దేవిని దర్శించి వెళ్దామయ్యా"

"అలాగేనమ్మ"

"దేవిని దర్శించి భక్తితో పులకించిపోయింది సుఖంగా ఉన్నప్పుడు పొగిడి, కష్టం వచ్చినప్పుడు దైవాన్ని నిందించే గుణం ఏనాడూ లేదామెకు కర్మసిద్ధాంతాన్ని నమ్మేది కనుక ఏ కొడుకూ చెయ్యని విధంగా ప్రవర్తించిన కొడుకును కూడా క్షమించింది 'కాకపోతే కర్తవ్యం ఏమిటా తన లాంటి నిర్భాగ్యురాలికి' అనే భావంతో కాస్త ఉదాసీనంగా ఉండిపోయింది దేవిని దర్శించగానే కల్గిన పులకింతతోనే "తనకు శీఘ్రంగా కర్తవ్యాన్ని భోదించమని" కోరుకుంది మనస్ఫూర్తిగా దేవిని ప్రార్థించింది

బయటకు వచ్చాక ఓచోట కూర్చుని చిప్ప పగులగొట్టుకొని తనోముక్కతింటూ, రామంకు ఓ ముక్క ఇచ్చింది అప్రయత్నంగా చుట్టూ పరికించిందోసారి

మనదేశంలో నిర్భాగ్యులు, నిరుపేదలు లేని తావెక్కడ? వచ్చేవాళ్లను, పోయేవాళ్లను "ధర్మం బాబూ, గుడ్డోణ్ణి తల్లీ, కుంటోడ్ని అయ్యా, అనాధనమ్మా" అని రకరకాలుగా, అడుగుతూ ముష్టిఎత్తే నడివయసువాళ్లు, వయసులో ఉన్న వాళ్లు, కాళ్లుచేతులు సరిగా కదపలేని మూడుకాళ్ల ముదుసళ్లూ నిలదీస్తున్నారు మా పేదరికాన్ని ఓసారి చూడండంటూ

వాళ్లలో "అనాదనయ్యా దర్మం చెయ్యయ్యా, అమ్మా అయ్యా లేనోన్నమ్మ కాస్తింత దానం చెయ్యి తల్లీ" అనే ముక్కుపచ్చలారని, బక్కచిక్కిన పదేళ్లలోపు పసివాళ్లు-మన భావి భారత పౌరులూ ఉన్నారు అదికంగా

పేద-ధనిక, పెద్ద, చిన్న అనే భేదము పాటించని దేవుని ఆవరణలోనే ఈ భక్తులకు భిక్షగాళ్లకూ ఎంత తారతమ్యం

"అమ్మా! వెళ్దామా, పదికావస్తోంది" రామం మాటకు ఉలిక్కిపడి "ఇంకోగంట కూర్చుని వెళ్దామా" అంది ఏదో ఆలోచిస్తూ

"నేనలావెళ్లి ఐదునిమిషాల్లో వస్తానమ్మా" అవసరార్థం కాబోలు లేచివెళ్లాడు రామం

"అమ్మా! దిక్కుమొక్కులేనిదాన్ని తల్లీ అయ్యామ్మ లేరమ్మ దరమం ఎయ్యితల్లీ, అమ్మా" అని ఆగకుండా అరుస్తూ చెమట, మట్టితోకలసి తడితడిగా జిడ్డోడుతున్న చిన్న చెయ్యి తన కళ్లకు దగ్గరగా కన్పించేసరికి ఆలోచనల్లోంచి తేరుకొని తలకాస్త పైకెత్తి చూచింది సుభద్రమ్మ

తైలసంస్కారంలేక దుమ్ముతో ఎర్రబారి అట్టకట్టిన పొట్టి చింపిరిజుట్టు, బుగ్గలమీద మట్టితో కల్సి పక్కులుకట్టిన చీమిడి, చినిగిపీలికలై అట్టలుకట్టి పరమ మురికిగాఉన్న గౌనుతో ఉన్న, తనవైపే ఆశగా చూస్తున్న ఆ ఏడేళ్ల పిల్లను చూడగానే జాలితో కరిగిపోయింది సుభద్రమ్మ

చేతిసంచిలో తడమగానే చేతికందిన చిల్లర గుప్పిటితో ఇస్తూ "నీకెవరూ లేరమ్మా" అంది

అందుకున్న చిల్లరను చూడగానే కళ్లు ఆశ్చర్యసంతోషాలతో పెద్దవికాగా, ముఖం సంతోషంతో వెల్గిపోతుండగా "లేరమ్మగారూ! నా చిన్నప్పుడే దూమొచ్చి (కలరా)పోయిన్రుట"

"మరిప్పుడెక్కడున్నావు?"

"మా పేటలో ఉండే ముసిల్దాని దగ్గర దానికీ లెక్కిస్తేగాని కూడెట్టదండీ"

"ముసలామెఏంచేస్తుంది?"

"నాలాంటోళ్లు పద్దాకా ఉన్నావండీ మేమడక్కొచ్చింది దానికిస్తే, వండించి అందరికీ పంచుద్ది మిగిలింది అదే దాస్తాది ఇయ్యాళ దండిగిచ్చింది మీ రొక్కరే దండాత్తల్లీ" దండం పెట్టి వెళ్లిందా పిల్ల

"ఇలా ఇంత చిన్నపిల్ల మాట్లాడడానికి అవసరాలే నేర్పుతాయి కాబోలు కాకపోతే చక్కగా యూనిఫామ్ వేసుకొని ట్వింకిల్ ట్వింకిల్ రైమ్ వల్లెవేయాల్సింది ఎలా అడుక్కొంటోందో" ఏదో ఆలోచనలోకి జారింది.

"లోకంలో ఎంత దురదృష్టవంతులున్నారో! కూటికి, గుడ్డకు మొహం వాచి, ప్రేమ ఆదరణలంటే ఏమిటో ఎరగని ఇల్లాంటి పసిపిల్లలెంత మందో! వీళ్ళను చూస్తుంటే నా కొడుకు ప్రవర్తనకు వాడందివ్వని ప్రేమకే నేనెంతో నిర్భాగ్యురాలినని నేను బాధపడ్డంలో అర్థముందా? నా కొడుక్కు నా ప్రేమ అవసరంలేక, తనకు కావలసిన ప్రేమను ఆశించి నన్ను తిరస్కరించాడు గాబోలు వాడు నన్ను నిరాదరించాడని, ప్రేమగా ఉండలేదన్నంత మాత్రాన నేను క్రుంగిపోవాలా ఏమిటి? వానికి అవసరం లేని నా ప్రేమను ఈ విశ్వంలో ఎంతో మంది దిక్కులేక, ఆదరించే వారు లేక అలమటించే ఇల్లాంటి పసిపిల్లలకు పంచితే ఏం? కొడుకు దృష్టిలో బ్రతికి ఉండగానే చచ్చిన నేను, చచ్చిన తర్వాత కూడా ఈ పిల్లల మనసులో శాశ్వతంగా నిలచిపోనూ! దేవీ! నా కర్తవ్యం నాకు బోధించావు తల్లీ! నేను బాధ పడ్తూ చావ కూడదు అనాథలైన పిల్లలకు నా యావదాస్తి పాస్తులను, శక్తియుక్తులను ధారపోసి రామం సాయంతో వారిని ప్రేమతో దీర్చిదిద్దుతా"

వీళ్ల నుంచి అనంతమైన ప్రేమను అందుకొంటూ, నాలాంటి తిరస్కృతులను, అనాధలను, వృద్ధులను, ఆదుకొనేటువంటి పౌరులుగా మార్చడంలో నా జీవితాన్ని అంకితం చేస్తా

అపుడు నా కొడుక్కు చచ్చిన ఈ తల్లికి ఎంతో మంది బిడ్డలుంటారు కదా! ఆహా! కనకదుర్గమ్మ తల్లీ! నాకు కర్తవ్యాన్ని బోధించావ్ కదా! నాకు తృప్తి ఇచ్చేది నిజంగా ఇదే నీకు ఇవే నా మనఃపూర్వక వేల నమస్సులు' క్రొంగొత్త సంకల్పంతో, వింతైన కాంతి ముఖంలో ప్రసరిస్తుంటే, నూతనోత్సాహంతో వెల్లివిరియసాగింది సుభద్రమ్మ అతికిన హృదయంలో నిండుగా ప్రేమను నింపుకొని